Make AndhraJyothy as your homepage

# లండన్‌లో ఘనంగా 'తాల్' బాలల దినోత్సవం

లండన్, నవంబర్ 18 : భారత ప్రప్రథమ ప్రధాని నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా నవంబర్ 14న తాల్ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. లండన్‌లోని సౌతాల్‌లో పీథర్‌స్టోన్ హైస్కూల్ ప్రాంగణంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బాలలు తల్లిదండ్రులతో పాటు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఫ్యాన్సీ డ్రస్, ఇతర ఆటల పోటీలలో పాల్గొన్నారు.

తాల్ అధ్యక్షులు డాక్టర్ రాములు దాసోజు గారు కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇటీవల దుర్మరణం పాలైన గోర్లె చంద్రశేఖర్ బాబుకు సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మ శాంతించాలని కోరుతూ 2 నిమిషాలు మౌనం పాటించారు. తర్వాత, తాల్ సభ్యత్వ కార్యదర్శి సంజయ్ నెహ్రూ, భారతదేశం మరియు భారత బాలల గొప్పతనం గురించి వివరిస్తూ ఒక చిత్ర ప్రదర్శన ఇచ్చారు.

ఫ్యాన్సీ డ్రస్‌లో నెహ్రూ, గాంధి, ఇందిర, కృష్ణుడు, గోపిక, రావణుడు, హనుమంతుడు, ఆండాలమ్మ, బడి పంతులమ్మ, లంబాడి వేషధారణలతో చిన్నారులు అందరిని అలరించారు. చిన్నారులు పాడిన వివిధ దేశభక్తి గీతాలు విదేశాలతో మన తెలుగు భాష ఉనికిని దాటాయి. చిన్నారి పూజ చేసిన నృత్యం, ఐశ్వర్య బృంద జానపద నృత్యం, హవిష్ యొక్క వయోలిన్ సంగీతం అందరినీ ఆకట్టుకోగా, భార్గవ మిమిక్రీ కడుపుబ్బ నవ్వించాయి.

చిన్నారులు తమ తమ ప్రదర్శనలో చూపిన పరిణతి, మన సంస్కృతిని కాపాడడానికి తల్లిదండ్రులు చేస్తున్న కృషిని ప్రస్ఫుటింపజేసాయి. క్విజ్ పోటీలో మరియు ఇతర ఆటలలో చిన్నారులందరు పాల్గొని తమ తమ ప్రతిభను చాటారు. చిన్నారి నిఖిల్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ, కార్యక్రమం విజయవంతం చేయడానికి తోడ్పడిన వారందరికీ ధన్యవాదాలు తెలియ జేయడంతో బాలల దినోత్సవం ముగిసింది. పూర్తి కార్యక్రమ నిర్వహణను బాలలు చేపట్టడం ఈ కార్యక్రమం విశేషం.

- ఖతర్‌లో ఆదాయపు పన్ను సంస్థలకు మాత్రమే !
- ప్రణాళికలో బీహార్‌కు నిధులు : అహ్లూవాలియా

ePaper New
జిల్లాల వార్తలు
-- Select District --
Advt. Here in your city
Country Oven CAKES AND BAKED DELICACIES
OnlineCarnaticMusic.com 1 on 1 Register for Free Demo
telugu matrimony.com A part of BharatMatrimony.com Regiser FREE
Andhrajyothy Articles
HELP THEM
సందర్భం
దీపశిఖ రాజ్‌దీప్ సర్దేశాయ్
పత్ర హరితం మేనకా గాంధీ
సమాంతరం సుధీంద్ర కులకర్ణి
భరత వాక్యం భరత్ ఝున్‌ఝున్‌వాలా
గతానుగతం రామచంద్ర గుహ